ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్

మణుగూరు టౌన్, మార్చి 13: పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ సజావుగా సాగేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని పినపాక నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ కోరారు. మణుగూరు తహసీల్ కార్యాలయంలో రాజకీయ నాయకులతో ఆయన బుధవారం సమావేశమయ్యారు. ఎన్నికల నియమావళిని అందరూ పాటించాలన్నారు. నియమ నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని చెప్పారు. నామినేషన్లు, ఎన్నికల నియమావళి, చేపట్టకూడని కార్యక్రమాలు తదితర అంశాలను వివరించారు. అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, మణుగూరు తహసీల్దార్ రాఘవరెడ్డి, పినపాక నియోజకవర్గంలోని వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

నాటుకోళ్ల గ్రీన్ ఫామ్ ప్రారంభం..

మణుగూరు టౌన్, మార్చి 13: మండలంలోని కొత్తకొండాపురం గ్రామంలో నాటుకోళ్ల గ్రీన్ ఫామ్‌ను ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ బుధవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగం రాలేదని నిరుత్సాహపడకుండా నాటుకోళ్ల గ్రీన్ ఫామ్ ఏర్పాటు చేసిన కోడి నాగరాజును అభినందనీయుడని అన్నారు. నాటుకోళ్ల పెంపకం, అమ్మకాలతో మంచి పేరు తెచ్చుకోవాలని, ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. నాగరాజుకు పీవో శాలువా కప్పి సన్మానించారు. తహసీల్దార్ వి.రాఘవరెడ్డి పాల్గొన్నారు.

కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాలలో 119 పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 13 (నమస్తే తెలంగాణ): జిల్లాలోని కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాలలో కాంట్రాక్టు ప్రాతిపకదిన వివిధ కేటగిరీల్లోని 119 పోస్టుల భర్తీ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ఎస్ లక్ష్మణరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనాటమీ 11, ఫిజియాలజీ 9, బయోకెమిస్ట్రీ 6, ఫార్మకాలజీ 7, పాథాలజీ 8, మైక్రోబయాలజీ 10, ఫోరెన్సిక్ మెడిసిన్ 7, కమ్యూనిటీ మెడిసిన్ 11, జనరల్ మెడిసిన్ 7, పిడియాట్రిక్ 3, డెర్మటాలజీ అండ్ బెనెరాలజీ 3, ఫిజియాట్రిక్ 3, జనరల్ సర్జరీ 6, ఈఎన్‌టీ 3, ఆప్తమాలజీ 4, గైనకాలజీ 5, రేడియాలజీ 5, ఎనస్తీషియా 6 కలిపి మొత్తం 119 పోస్టుల భర్తీ కోసం ఈ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు వివరించారు. దరఖాస్తుదారులు 69 ఏళ్లలోపు వయసు కలిగిన వారై ఉండాలని అన్నారు. ప్రొఫెసర్‌కు నెలకు రూ.1.90 లక్షలు, అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు రూ.1.50 లక్షలు, అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు రూ.1.25 లక్షలు, సీనియర్ రెసిడెంట్‌కు రూ.92,575, ట్యూటర్‌కు రూ.55 వేల చొప్పున గౌరవ వేతనం అందించనున్నట్లు వివరించారు. ఇతర వివరాలకు 94401 46200లో సంప్రదించాలని కోరారు.

బ్రాహ్మణులను ఆదుకోండి

భద్రాచలం, మార్చి 13: బ్రాహ్మణులను కూడా ప్రభుత్వం ఆదుకోవాలని భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షుడు, గాయత్రి బ్రాహ్మణ సేవాసంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామావఝుల రవికుమార్ విజ్ఞప్తి చేశారు. ఆయన బుధవారం ఇక్కడ సమావేశంలో మాట్లాడుతూ.. ఆర్థికంగా వెనకబడిన బ్రాహ్మణులు, పురోహితులు, అర్చకుల అభ్యున్నతికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరించాలని కోరారు. అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో బ్రాహ్మణులకు అవకాశం కల్పించాలన్నారు. ప్రభుత్వ నామినేటెడ్ పదవులు, దేవాలయాల ధర్మకర్తల మండలి నియామకాల్లో అవకాశం ఇవ్వాలని కోరారు. నాయకులు మావుళ్లయ్య, కంజర్ల విజయ్‌కుమార్, కలకోట శ్రీనివాసాచార్యులు, కోవూరి సుందరరామశాస్త్రి, ఎం.రామాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
CHANGE OF NAME
★ I, CAHNDRA MADHUSUDHAN RAO CHANGED MY NAME AS CHANDRA MADHUSUDHAN, S/o. CHANDRA SATYANARAYANA, R/o. H.No: 6-96, 1st LINE, SRINAGAR COLONY, LAXMIDEVIPALLI, KOTHAGUDEM - 507101, BK.DIST. KMM
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం

భద్రాచలం, మార్చి 13: ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుపై ప్రకటనపై జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు చారుగుళ్ల శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం ప్రకటన చేశారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ ఖమ్మం జిల్లా, తెలంగాణ రాష్ట్రము RSETI
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ, ఖమ్మం జిల్లా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన 22 నుండి 40 సం॥ల వయస్సు కలిగి క్రింది అర్హత కలిగిన అభ్యర్థుల నుండి 36 నెలల కాలానికి కాంట్రాక్టు ప్రాతిపాదికన క్రింది ఉద్యోగాలకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.
1). ఆఫీస్ అసిస్టెంట్ (2-పోస్టులు): ఏదైనా ప్రభుత్వ గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి గ్రాడ్యుయేట్ (BSW, BA, B.Com), తెలుగు, ఇంగ్లీష్ టైపింగ్, MS -ఆఫీస్, Tally నందు నైపుణ్యం మరియు కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి, స్థానిక భాష మరియు ఇంగ్లీష్, హింది తెలిసి ఉండాలి. నెలకు రూ.20,000/- (కన్సాలిడెట్).
2). వాచ్‌మెన్ / గార్డెనర్ (1-పోస్టు): అర్హత : 7వ తరగతి పాసై ఉండాలి మరియు వ్యవసాయం /గార్డెనింగ్/హార్టికల్చర్‌లో అనుభవం కలిగి ఉండవలెను. జీతం : 12,000/-(కన్సాలిడెట్).
ఎంపిక : ఆఫీస్ అసిస్టెంట్ : వ్రాత పరీక్ష మరియు ఇంటర్వ్యూ ద్వారా
వాచ్‌మెన్ /గార్డెన్ : ఇంటర్వ్యూ ద్వారా
☛ సిపార్సులు అనర్హతగా పరిగణించబడును.
ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తులను సంస్థ కార్యాలయం నుండి పొందవలెను. పూర్తి చేసిన దరఖాస్తులు 30.03.2024 లోపు సంస్థ కార్యాలయంలో అందచేయవలెను. దరఖాస్తుకు 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, ఆధార్, అర్హత టెస్టిమోనియల్స్, జిరాక్స్ కాపీలు, పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు -1 జతపరచవలెను.
చిరునామా : తరుణి హోట్,వరంగల్ క్రాస్ రోడ్, రూరల్ పోలీస్‌స్టేషన్ ప్రక్కన ఖమ్మం, తెలంగాణ, ఇండియా - 507003, ఫోన్ : 7842295972, 08742-295972
SBI Branch Code :87068, RSETI Institute ID : 30041,
Email : rseti.kham.ap@gmail.com
ఇట్లు: రీజనల్ మేనేజర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఖమ్మం జిల్లా.

మన రాష్ట్రం మన పత్రిక నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

సమావేశంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,

మాట్లాడుతున్న డీఈవో వెంకటేశ్వరచారి

సంతోషంగా పరీక్షలు రాయాలి

- విద్యార్థులు ఒత్తిడికి గురికావొద్దు
- ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశంలో డీఈవో

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 13: పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఒత్తిడికి గురికావొద్దని, సంతోషంగా వెళ్లి పరీక్షలు రాయాలని డీఈవో వెంకటేశ్వరచారి సూచించారు. ఇందుకోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చొరవ చూపాలని అన్నారు. విద్యార్థులను సరైన మార్గంలో నడిపించే బాధ్యతను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమష్టిగా తీసుకోవాలని సూచించారు. టెన్త్ విద్యార్థులు ఒత్తిడిని అధిగమించే అంశంపై జాతీయ బాలల హక్కుల పరిరక్షణ సంస్థ, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జాతీయ బాలల హక్కుల పరిరక్షణ సంస్థ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోదీ 'పరీక్షాపే చర్చా' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గుర్తుచేశారు. అనంతరం పరీక్షల సమయంలో పిల్లలు పాటించాల్సిన పద్ధతులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సబ్జెక్టు నిపుణుడు, అకాడమిక్ మానిటరింగ్ అధికారి నాగరాజ శేఖర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కమ్యూనిటీ మొబలైజేషన్ అధికారి సైదులు, ప్లానింగ్ కో ఆర్డినేటర్ సతీశ్‌కుమార్, బాలికా విద్య కో ఆర్డినేటర్ అన్నామణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వేణుగోపాల్

యువత ఓటు నమోదు పెంచండి

అశ్వారావుపేట, మార్చి 13 : యువత ఓటు నమోదు చేసుకునేలా గ్రామాల్లో అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ రాజకీయ పార్టీల నేతలు, ప్రజాప్రతినిధులకు సూచించారు. 18 ఏళ్లు నిండిన యువత ఓటు నమోదుకు అర్హులేనని స్పష్టం చేశారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో బుధవారం రాజకీయ పార్టీల నేతలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల్లో దివ్యాంగులు, 85 ఏళ్లు నిండిన ఓటర్లకు ఇంటి వద్ద ఓటు వేసే సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. 2020 నవంబర్ 1వ తేదీ నాటికి డిగ్రీ పూర్తి చేసిన పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓటు నమోదు చేయించుకునేలా సామాజిక బాధ్యతతో దృష్టి సారించాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ పి.కృష్ణ ప్రసాద్, వివిధ రాజకీయ పార్టీల బాధ్యులు పాల్గొన్నారు.

'ఏకలవ్య' ఖాళీలను
ఆదివాసీలతో నింపాలి

భద్రాచలం, మార్చి 13: జిల్లాలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లోని ఉద్యోగ ఖాళీలను ఆదివాసీ నిరుద్యోగులతో భర్తీ చేయాలని కోరుతూ ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్‌కు ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షుడు సొంది మల్లు దొర బుధవారం వినతిపత్రం ఇచ్చారు. ఉద్యోగాల భర్తీకి ఉత్తర్వులు, మార్గదర్శకాలు ప్రభుత్వం నుంచి రాలేదని పీవో చెప్పారు.

పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు

దుమ్ముగూడెం, మార్చి 13: మండలంలోని నర్సాపురం సూదిరెడ్డి నారాయణమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం బుధవారం జరిగింది. ముఖ్య అతిథి తహసీల్దార్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఎలాంటి మానసిక ఒత్తిడికి లోనవకుండా ఏకాగ్రతతో పరీక్షలు రాయాలన్నారు. పరీక్షా కేంద్రంలోకి వెళ్లేప్పుడు, పరీక్ష రాసేటప్పుడు మనసును ప్రశాంతంగా ఉంచుకోవాలని సూచించారు.

ఇంక్రిమెంట్ ఆడిట్ ప్రారంభం

మణుగూరు టౌన్, మార్చి 13: సింగరేణి మణుగూరు ఏరియా ఉద్యోగులకు రావాల్సిన ఇంక్రిమెంట్ ప్రక్రియను కొత్తగూడెంలోని రీజనల్ ఇంటర్నల్ ఆడిట్ విభాగం చేపట్టింది. ఇది ఈ నెల 15వ తేదీ వరకు కొనసాగుతుందని డీజీఎం(పర్సనల్) రమేష్ తెలిపారు.

పోషణ పక్వాడ్‌పై అవగాహన

టేకులపల్లి, మార్చి 13: మండల కేంద్రంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో తార బుధవారం అంగన్‌వాడీ టీచర్లకు వార్షిక సర్వే పోషణ పక్వాడ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సమావేశంలో ఏసీడీపీవో అరుణ కుమారి పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

జూలూరుపాడు, మార్చి 13: సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని హెడ్‌కానిస్టేబుల్ దయానంద్ సూచించారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానిక ప్రజలకు బుధవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. ప్రజలు ఎప్పుడైనా సైబర్ నేరాలకు గురైనా, అవి ఎదురైనా వెంటనే సైబర్ కాల్ సెంటర్‌లోని 1930 నెంబర్‌కు కాల్ చేసి సమస్యలను తెలియజేయాలని సూచించారు.

'మంచి గ్రేడ్ పాయింట్లు సాధించాలి'

జూలూరుపాడు, మార్చి 13: పదో తరగతి విద్యార్థులు ఆందోళనకు గురికావొద్దని ఉపాధ్యాయులు సూచించారు. అన్ని సబ్జెక్టులను మరోసారి రివిజన్ చేసుకొని పబ్లిక్ పరీక్షలను మంచిగా రాయాలని సూచించారు. అలాగే, ఉత్తమ గ్రేడ్ పాయింట్లు సాధించాలని ఆకాంక్షించారు. మండలంలోని కాకర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు తొమ్మిదో తరగతి విద్యార్థులు బుధవారం నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో వారు మాట్లాడారు.

'డీఏలు, పీఆర్‌సీ ప్రకటించాలి'

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 13: పార్లమెంట్ ఎన్నికల కోడ్ రాకముందే డీఏలు, పీఆర్‌సీలను ప్రకటించాలని పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రవి డిమాండ్ చేశారు. కొత్తగూడెంలో బుధవారం జరిగిన సంఘ సమావేశంలో వారు మాట్లాడారు. డీఏ, పీఆర్‌సీ, సీపీఎస్, జీవో 317 సహా ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల సమస్యలపై మంత్రి మండలిలో చర్చిస్తామని గతంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారని అన్నారు. కానీ తాజా మంత్రిమండలిలో వాటి ప్రస్తావన లేకపోవడం పట్ల ఉద్యోగులు, ఉపాధ్యాయులు నిరాశ చెందుతున్నారని అన్నారు.

డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

పాల్వంచ, మార్చి 13: స్థానిక కేటీపీఎస్‌లో తెలంగాణ ఎన్జీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ డైరీ, క్యాలెండర్‌ను కేటీపీఎస్ 5, 6 దశల సీఈ రపభాకర్ రావు బుధవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. అసోసియేషన్ నాయకులు డీఈవీ శ్రీనివాస్, సంజీవయ్య, రామ్మోహన్, నాగయ్య, మసూద్, సుధాకర్, సత్యనారాయణ, మధుసుదన్ పాల్గొన్నారు.

ప్యాడ్లు, పెన్నులు పంపిణీ

దమ్మపేట, మార్చి 13 : మండలంలోని నాగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పదోతరగతి విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని విద్యార్థులకు సూచించారు.

'ముస్లింలపై అమిత్‌షా వ్యాఖ్యలు దురదృష్టకరం'

రామవరం, మార్చి 13: తెలంగాణలో ముస్లింల రిజర్వేషన్లను రద్దు చేస్తామంటూ కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వ్యాఖ్యానించడం దురదృష్టకరమని మైనార్టీ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండీ యాకూబ్‌పాషా బుధవారం ఒక ప్రకటనలో అన్నారు. ఆయన వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. తెలుగు రాష్ట్రాల్లో ముస్లింలకు విద్యా, ఉపాధి రంగాల్లో అమలవుతున్న 4 శాతం రిజర్వేషన్లను ఎలా రద్దు చేస్తారని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ వైఖరి మారాలన్నారు.

కూలీల సమస్యలు పరిష్కరించాలి

సారపాక, మార్చి 13: మండలంలోని ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. బూర్గంపహాడ్ శివారులో పనిచేస్తున్న ఉపాధి కూలీలను బుధవారం కలిసి, వారి సమస్యలను తెలుసుకున్నారు.

సుబ్రహ్మణ్యస్వామి నాగ ప్రతిష్ఠ

సారపాక, మార్చి 13: స్థానిక సాకేతపురిలోని ఆంజనేయ ఆలయం వద్ద సుబ్రహ్మణ్యస్వామి నాగ ప్రతిష్టను పురోహితులు దేవులపల్లి సాయికిరణ్‌శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు మూడు రోజులపాటు నిర్వహించారు. ఇది బుధవారం పూర్తయింది. ప్రతిష్ఠ అనంతరం సుబ్రమణ్యస్వామికి పూజలు నిర్వహించారు.

23 మంది 'అనుబోస్' విద్యార్థులకు కొలువులు

పాల్వంచ, మార్చి 13: పాల్వంచ అనుబోస్ ఇంజినీరింగ్ కాలేజీలో ఇంజినీరింగ్, డిప్లొమా, మెకానికల్ కోర్సుల చివరి సంవత్సరం విద్యార్థులకు హైదరాబాద్‌కు చెందిన సినెర్జిమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఇటీవల ప్రాంగణ నియామకాలు చేపట్టింది. ఇందుకు కళాశాలకు చెందిన 23 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. వారి జాబితాను సంస్థ ప్రతినిధులు బుధవారం తమకు పంపినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రవి కుమార్ తెలిపారు.

రహదారుల పనులు ప్రారంభం

అశ్వారావుపేట రూరల్, మార్చి 13 : మండలంలోని దిబ్బగూడెం, గుమ్మడవల్లి, అచ్యుతాపురం, పండువారిగూడెం గ్రామాల్లో సీసీ రహదారుల నిర్మాణ పనులను బుధవారం ప్రారంభించారు. ఐటీడీఏ, ఎన్ఆర్‌జీఎస్, సీడీపీ నిధులుతో సీసీ రహదారుల పనులు చేపట్టారు. ఈ పనులను ఐటీడీఏ ఏఈ ప్రసాద్ పర్యవేక్షణల్లో నిర్వహిస్తున్నారు.

'నిరాశ మిగిల్చిన 'సీఎం పర్యటన'

భద్రాచలం, మార్చి 13: సీఎం రేవంత్‌రెడ్డి భద్రాచలం పర్యటన నిరాశ మిగిల్చిందని, భద్రాచలం పట్టాణాభివృద్ధికి ఆయన నిర్దిష్ట ప్రకటన చేయలేదని అఖిలపక్ష నాయకులు అన్నారు. సీపీఎం స్థానిక బుధవారం అఖిలపక్ష సమావేశం జరిగింది. అనంతరం విలేకరులతో నాయకులు మాట్లాడారు. భద్రాచలం నియోజకవర్గ సమస్యలను, గోదావరి కరకట్టను పటిష్టపరచడం, ఐదు పంచాయతీల విలీనం, రామాలయం అభివృద్ధి, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో డాక్టర్ పోస్టుల భర్తీపై సీఎం మాట్లాడకపోవడం సరికాదని అన్నారు.

సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

అశ్వారావుపేట, మార్చి 13 : పంటల్లో చీడ, పీడల నివారణకు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్త డాక్టర్ జి.గోపాలకృష్ణ మూర్తి రైతులకు సూచించారు. సరైన యాజమాన్య పద్ధతులు పాటించడంతోనే నాణ్యమైన అధిక దిగుబడులు పొందవచ్చని స్పష్టం చేశారు. మండలంలోని నారాయణపురంలో క్షేత్రస్థాయికి వెళ్లి బుధవారం పంటల సాగులో చీడ పీడల నివారణపై తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలు, తోటల నిర్వహణపై రైతులకు అవగాహన కల్పించారు.

సమష్టి కృషితో లక్ష్య సాధన

మణుగూరు టౌన్, మార్చి 13: బొగ్గు ఉత్పత్తిలో పూర్తి స్థాయి రక్షణ సూత్రాలను పాటిస్తూ, వార్షిక లక్ష్యమైన 119.50 లక్షల టన్నుల నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి సాధిద్దామని సింగరేణి (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్) జి.వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియాలోని పీకే ఓసీ-2, పీకే ఓసీ-4, మణుగూరు ఓసీలను ఏరియా జీఎం దుర్గం రామచందర్‌తో కలిసి సందర్శించారు. డైరెక్టర్ (ఈఅండ్ఎం) డి.సత్యనారాయణతో కలిసి పీవీ కాలనీలో వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలను తిలకించారు.

కొబ్బరి రైతుల సొసైటీ ఎన్నిక

అశ్వారావుపేట, మార్చి 13 : కొబ్బరి రైతుల సొసైటీ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నికైంది. స్థానిక ప్రైవేట్ గెస్ట్‌హౌస్‌లో బుధవారం రైతు సంఘం బాధ్యులు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అచ్యుతాపురం, నారంవారిగూడెం పంచాయతీల పరిధిలో నూతన సొసైటీ ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షులుగా సింహాద్రి ప్రసాద్, ఉపాధ్యక్షునిగా సత్తెనపల్లి వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా అబ్బిన సురేశ్, సహాయ కార్యదర్శిగా సంతపూరి చెన్నారావు, కోశాధికారిగా ఎదురాజు రవి తోపాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

బాధిత కుటుంబానికి వితరణ

అశ్వారావుపేట, మార్చి 13 : పట్టణంలోని మెరుపు కాలనీకి చెందిన అగ్నిప్రమాద బాధిత కుటంబానికి ఆర్యవైశ్య సంఘం, వాసవీక్లబ్ బాధ్యులు మంగళవారం వితరణ అందజేశారు. ఈ ప్రమాదంలో సర్వం కోల్పోయిన పోలయ్య కుటుంబానికి దుస్తులు, వంట పాత్రలు, బియ్యం, నిత్యావసర సరుకులు, కూరగాయలు అందజేశారు. కార్యక్రమంలో జల్లిపల్లి లోక్‌నాథ్ గుప్తా, బోగవల్లి రాంబాబు పాల్గొన్నారు.

'ఫ్రెండ్స్ ఫౌండేషన్'
సేవలు ప్రశంసనీయం: డీఎస్పీ

లక్ష్మీదేవిపల్లి, మార్చి 13: ఫ్రెండ్స్ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమైనవని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ పేర్కొన్నారు. మండలంలోని హేమచంద్రాపురం ఉన్నత పాఠశాలలో ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా పరీక్షలను మంచిగా రాయాలని కోరారు.

విద్యార్థులు ఉన్నతమైన విద్యనభ్యసించాలి

అశ్వారావుపేట టౌన్, మార్చి 13 : విద్యార్థులు వినయ విధేయతలతో కూడిన ఉన్నతమైన విద్యను అలవర్చుకోవాలని అప్పుడే గురువులు, తల్లిదండ్రులు ఆశించిన మేరకు జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదుగుతారని ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి ఆశించారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పదోతరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

రోడ్డు ప్రమాదంలో
ఇద్దరికి తీవ్రగాయాలు

చంద్రుగొండ, మార్చి 13 : రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్రగాయాలైనా ఘటన బుధవారం మండలంలో చోటు చేసుకున్నది. స్థానికులు, బాధిత కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి... తిప్పనపల్లి గ్రామానికి చెందిన రామిశెట్టి బాలప్రసాద్, గాదె ఉపేంద్ర ఇద్దరు ద్విచక్ర వాహనంపై చంద్రుగొండకు వెళ్లారు. చంద్రుగొండలోని తహసీల్దార్ కార్యాలయ వద్ద రోడ్డు దాటే క్రమంలో విజయవాడ వైపు వెళ్తున్న కారు ఢీకొట్టింది. దీంతో బాలప్రసాద్, ఉపేంద్రలకు తీవ్రగాయాలవ్వడంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, అక్కడి నుంచి మెరుగైన చికిత్సకోసం 108 వాహనంలో కొత్తగూడెం ఆసుపత్రికి తరలించారు.

'కార్పొరేషన్' ఏర్పాటుపై హర్షం

చంద్రుగొండ, మార్చి 13 : మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటుపై మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడంపై మున్నూరు కాపు సంఘం మండల నాయకులు బుధవారం ప్రధాన సెంటర్‌లో బాణసంచా పేల్చి, మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో సంఘం బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ

చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పాయం

పినపాక, మార్చి 13: పినపాకలోని 36 మంది కల్యాణలక్ష్మి/షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం రైతు వేదికలో పంపిణీ చేశారు. తహసీల్దార్ సూర్యనారాయణ, ఎంపీడీవో రామకృష్ణ, ఆర్ఐ బాలకృష్ణ పాల్గొన్నారు.

కరకగూడెంలో..

కరకగూడెం, మార్చి 13: మండలంలోని కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం తహసీల్ కార్యాలయ ఆవరణలో చెక్కులు పంపిణీ చేశారు. తహసీల్దార్ నాగప్రసాద్, గిర్దావర్లు హుస్సేన్, రాజు పాల్గొన్నారు.

సింగరేణి క్రీడాకారులకు అభినందన

మణుగూరు టౌన్, మార్చి 13: సింగరేణి వివిధ స్థాయిల్లో జరిగిన క్రీడా పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారులను ఏరియా జీఎం దుర్గం రామచందర్ అభినందించారు. పీవీకాలనీ కమ్యూనిటీ హాలులో బుధవారం వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. వార్షిక క్రీడాపోటీల్లోనూ సత్తా చాటాలని కోరారు. విజేతలకు జ్ఞాపికలను అందజేశారు. ఏరియా డీజీఎం(పర్సనల్) సలగల రమేష్, అధికారులు సింగు శ్రీనివాస్, రామేశ్వరరావు, అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్‌వైజర్ జాన్‌వెస్లీ తదితరులు పాల్గొన్నారు.

బీటీపీఎస్ క్రీడాకారుల ప్రతిభ

జట్టు సభ్యులను అభినందిస్తున్న సీఈ